నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

### వరల్డ్ ఫుడ్ ప్రైజ్

ప్రపంచ వ్యవసాయ వైవిధ్యాన్ని పరిరక్షించేందుకు విత్తనాలను భద్రపరచాలనే లక్ష్యంతో కృషి చేస్తున్న కేరీ ఫోలర్, జెఫ్రీ హాతిన్‌లకు వరల్డ్ ఫుడ్ ప్రైజ్-2024 మే 9న లభించింది. వీరు ఆర్కిటిక్ సర్కిల్ నార్వే జియన్ దీవిలో స్వల్బర్డ్ గ్లోబల్ సీడ్ వాల్ట్‌ను నిర్మించి, దాదాపు 12.5 లక్షల విత్తనాల శాంపిల్స్‌ను భద్ర పరిచారు. కేరీ ఫోలర్ అంతర్జాతీయ ఆహార భద్రతకు సంబంధించి ప్రత్యేక అమెరికన్ దౌత్యవేత్త, జెఫ్రీ హాతిన్ బ్రిటన్ వ్యవసాయ శాస్త్రవేత్త, గ్లోబల్ క్రాప్ డైవర్సిటీలో ఎగ్జిక్యూటివ్ బోర్డ్ మెంబర్.

nipuna
Every Wednesday Free Supplement
07.
26 జూన్ 2024
పేజీలు 8

# తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే రక్తపాతం తప్పదని హెచ్చరించిన వారు?

## తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఆవిర్భావం



**1. 1934లో కొంతమంది ఆంధ్ర కవులు 'నిజాం ఆంధ్రలో తెలుగు కవులు పూజ్యం' అని తెలంగాణలో కవులే లేరని పేర్కొనగా దీనికి సమాధానంగా సురవరం ప్రతాపరెడ్డి ఎంత మంది కవులతో ఒక సంకలనాన్ని రూపొందించారు?**
1) 350 2) 450
3) 550 4) 660

**2. 3వ పంచవర్ష ప్రణాళిక (1961-66) నాటికి తెలంగాణ, కోస్తాంధ్ర నికర సాగు భూమిలో వరుసగా ఎంత శాతం భూమికి సాగు నీటి సదుపాయం కలదు?**
1) 14.6, 46.3 2) 15.6, 47.3
3) 16.6, 48.3 4) 17.6, 49.3

**3. తెలంగాణలో బోర్‌వెల్స్ ద్వారా సాగు అయిన వ్యవసాయ భూమి 1956-57లో 4607 ఎకరాలు ఉండగా 2013-14 నాటికి ఇది ఎన్ని ఎకరాలకు పెరిగింది?**
1) 26,74,755 2) 30,84,866
3) 34,94,988 4) 38,18,566

**4. గోదావరి జలాల పంపిణీకి సంబంధించి బచావత్ ట్రిబ్యునల్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?**
1) 1967 2) 1968
3) 1969 4) 1970

**5. స్టేట్‌మెంట్స్**
ఎ. 1969, జూన్ 1 లోగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరగకపోతే రక్తపాతం తప్పదని టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు కేఆర్ ఆమోస్ హెచ్చరించిన నేపథ్యంలో 1969, మే 29న టీఎన్‌జీవోస్ సంఘం గుర్తింపును ప్రభుత్వం రద్దు చేయడంతో పాటు ఆమోస్‌ను పీడీ యాక్ట్ కింద అరెస్ట్ చేశారు
బి. 1969 తెలంగాణ ఉద్యమంలో సీపీఐ పార్టీ ఎలాంటి పాత్ర పోషించలేదు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

**6. 1952లో బాన్సువాడ ఎమ్మెల్యేగా 1969లో ఎంపీగా ఎన్నికైన తెలంగాణ ఉద్యమకారిణి, నా జైలు జ్ఞాపకాలు-అనుభవాలు' పుస్తక రచయిత?**
1) ఈశ్వరీబాయి 2) సదాలక్ష్మి
3) సంగెం లక్ష్మీబాయి
4) మాసుమా బేగం

**7. సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) తెలంగాణ విమోచనోద్యమ సమితిని కాళోజీ నారాయణరావు స్థాపించారు
2) తెలంగాణ ఉద్యమం కోసం రాజీనామా చేసిన మొదటి మంత్రి, తెలంగాణ కాంగ్రెస్ సమితిని ఏర్పాటు చేసిన నాయకుడు కొండా వెంకటరంగారెడ్డి
3) మర్రి చెన్నారెడ్డి అరెస్ట్ అయినప్పుడు తెలంగాణ ప్రజాసమితికి అధ్యక్షులుగా కొనసాగారు
4) దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తెలంగాణ నుంచి కొండా వెంకటరంగారెడ్డి ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు

**8. తెలంగాణ ఉద్యమం చారిత్రక నేపథ్యం అనే పుస్తకానికి సంబంధించి సరైన అంశాన్ని గుర్తించండి?**
1) తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్రను వివరిస్తూ మొహినుద్దీన్ రచించిన పుస్తకం
2) తెలంగాణ ఉద్యమంలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనకపోవడానికి గల కారణాలను వివరిస్తూ రవిచరణ్ మహాపాత్ర రచించిన పుస్తకం
3) తెలంగాణ ఉద్యమంలో మెజారిటీ ముస్లిం సామాజిక వర్గం పాల్గొనకపోవడానికి గల కారణాలను వివరిస్తూ కింగ్ షుక్ నాగ్ రచించిన పుస్తకం
4) తెలంగాణ ఉద్యమం వామపక్ష పార్టీల పాత్రను వివరిస్తూ వరవరరావు రచించిన పుస్తకం

**9. ట్యాంక్‌బండ్‌పై కుమ్రం భీం విగ్రహాన్ని ఎప్పుడు ప్రతిష్ఠించారు?**
1) 2001 2) 2005
3) 2008 4) 2012

**10. రామకృష్ణ స్టూడియో, పద్మాలయ స్టూడియో అధినేతలు వరుసగా..**
1) అక్కినేని నాగేశ్వరరావు, నందమూరి తారకరామారావు
2) డీ రామానాయుడు, జీ కృష్ణ
3) నందమూరి తారకరామారావు, జీ కృష్ణ
4) దాసరి నారాయణరావు, కృష్ణంరాజు

**11. స్టేట్‌మెంట్స్**
ఎ. 1956 నుంచి 2014 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు చెందిన మంత్రులు ఆర్థిక శాఖను 40 సంవత్సరాల పాటు నిర్వహించారు
బి. 1956 నుంచి 2014 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర ప్రాంతానికి చెందిన మంత్రులు హోం శాఖను 35 సంవత్సరాలు నిర్వహించారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**12. తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో 1987, జూన్ 16న హైదరాబాద్ నుంచి ఢిల్లీకి పాదయాత్రను ప్రారంభించిన ప్రజా సంఘాల నాయకుడు?**
1) దేవానంద స్వామి 2) ప్రతాప్ కిశోర్
3) గోకా రామస్వామి 4) బాగారెడ్డి

**13. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా ప్రజా సంఘాల నాయకుడు దేవానంద స్వామి 1984లో వరంగల్‌లో ఏర్పాటు చేసిన పార్టీ?**
1) తెలంగాణ పార్టీ
2) జై తెలంగాణ పార్టీ
3) తెలంగాణ రాష్ట్ర పార్టీ
4) తెలంగాణ సాధన పార్టీ

**14. స్టేట్‌మెంట్స్.**
ఎ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి వివిధ రంగాల్లో జరుగుతున్న నష్టాల గురించి అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రొ. జీ లక్ష్మణ్ అధ్యక్షతన 1987, సెప్టెంబర్ 17న ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన సదస్సులో ఓయూ ఫోరం ఫర్ తెలంగాణ అనే ప్రజాసంఘం ఆవిర్భవించింది
బి. ఓయూ ఫోరం ఫర్ తెలంగాణ తొలి సదస్సుకు కాళోజీ నారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు
సి. ఓయూ ఫోరం ఫర్ తెలంగాణ 1988లో తెలంగాణ మ్యాప్‌తో కూడిన క్యాలెండర్‌ను విడుదల చేసింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ తప్పు, బి, సి సరైనవి
3) ఎ, బి సరైనవి, సి తప్పు
4) ఎ, సి సరైనవి, బి తప్పు

**15. 1987లో ఎవరి ఆధ్వర్యంలో తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు?**
1) తెలంగాణ ప్రభాకర్
2) కాళోజీ నారాయణ రావు
3) ప్రొ. జయశంకర్
4) ప్రొ. జీ లక్ష్మణ్

**16. తెలంగాణ సమస్యలను మరింత స్పష్టంగా వివరించడానికి తెలంగాణ ప్రభాకర్ స్థాపించిన మాస పత్రిక?**
1) తల్లి తెలంగాణ 2) మా తెలంగాణ
3) వీర తెలంగాణ 4) మరో చరిత్ర

**17. విద్యాసంస్థల ప్రదేశాల్లో తెలంగాణ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా 1992లో ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పడిన విద్యార్థి సంఘం?**
1) తెలంగాణ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్
2) తెలంగాణ లిబరేషన్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్
3) తెలంగాణ లిబరేషన్ ఆర్గనైజేషన్
4) తెలంగాణ స్టూడెండ్స్ డెమోక్రటిక్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్

**18. తెలంగాణతో పాటు దేశంలో అనేక చిన్న రాష్ట్రాలు ఏర్పాటు కావాల్సిన అవసరముందని 1993లో ఉద్యమించిన ప్రజా సంఘం?**
1) తెలంగాణ ముక్తి మోర్చా
2) తెలంగాణ జనవిముక్తి మోర్చా
3) తెలంగాణ జన పరిషత్ మోర్చా
4) తెలంగాణ ప్రజావిముక్తి మోర్చా

**19. మాజీ మంత్రి జానారెడ్డి, సీనియర్ రాజకీయ నాయకుడు వెలిచాల జగపతిరావు కృషితో ఏర్పాటైన ప్రజా సంఘం?**
1) తెలంగాణ శక్తి
2) తెలంగాణ ఫోరం
3) తెలంగాణ మహానిర్మాణ్
4) తెలంగాణ యూత్ ఫోరం

**20. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను నాటి ప్రధాని రాజీవ్ గాంధీ 1985, ఫిబ్రవరి 27న ఏ సభలో వ్యాఖ్యానించి వాటి నివారణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చాడు?**
1) వరంగల్ బహిరంగ సభ
2) కరీంనగర్ మహాసభ
3) సిద్దిపేట బహిరంగ సభ
4) సికింద్రాబాద్ గర్జన సభ

**21. జోనల్ వ్యవస్థ ఎప్పుడు అమల్లోకి వచ్చింది?**
1) 1975, సెప్టెంబర్ 17
2) 1975, అక్టోబర్ 18
3) 1976, అక్టోబర్ 18
4) 1976, నవంబర్ 1

**22. 1996, ఆగస్టు 15న ఢిల్లీలోని ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జార్ఖండ్, ఉత్తరాంచల్, ఛత్తీస్‌గఢ్, విదర్భ వంటి చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు వ్యతిరేకం కాదని పేర్కొన్న నాటి ప్రధాని?**
1) ఐకే గుజ్రాల్ 2) హెచ్‌డీ దేవేగౌడ
3) వాజ్‌పేయి 4) మన్మోహన్ సింగ్

**23. సరిగా జతపరిచిన అంశాన్ని గుర్తించండి?**
**హస్తకళ పేరు ప్రాంతం**
1) చేర్యాల పెయింటింగ్- జనగామ
2) బిద్రీ కళ- కరీంనగర్
3) పెంబర్తి హస్తకళ- హైదరాబాద్
4) సిల్వర్ ఫిలిగ్రీ- నిర్మల్

**24. స్టేట్‌మెంట్స్**
ఎ. నిజామాబాద్ సభ 1996, అక్టోబర్ 27
బి. వరంగల్ సభ 1996, నవంబర్ 1
సి. భువనగిరి సభ 1997, మార్చి 8, 9
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ తప్పు, బి, సి సరైనవి
3) ఎ, బి సరైనవి, సి తప్పు
4) ఎ, బి, సి సరైనవి

**25. 1997, జనవరి 17న హైదరాబాద్‌లోని వీవీ కాలేజీలో జరిగిన ఫోరం ఫర్ ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ అనే ప్రజా సంఘం ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ సదస్సులో ఆవిష్కరించిన 'దగాపడ్డ తెలంగాణ' పుస్తక రచయిత?**
1) ప్రొ. జయశంకర్
2) వరవరరావు
3) గాదె ఇన్నయ్య
4) భూపతి కృష్ణమూర్తి

**26. భువనగిరి తీర్మానంలో అంశం కానిది?**
1) 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
2) కామన్ ఎంట్రన్స్ పద్ధతిని రద్దు చేసి ప్రాంతీయ ఎంట్రన్స్ పద్ధతిని ప్రవేశ పెట్టాలి
3) ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కులాల వర్గీకరణ ప్రాంతీయ ప్రాతిపదికన జరగాలి
4) రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి

**27. 1997లో ఉస్మానియా యూనివర్సిటీలో స్థాపించిన సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్‌కు సంబంధించి సరైన అంశం?**
1) తెలంగాణలో 1956 నుంచి జరిగిన ఆర్థిక దోపిడీని అధ్యయనం చేయడం
2) తెలంగాణ భాష, సంస్కృతి, చరిత్రకు తిరిగి పునరుజ్జీవనం కల్పించడం
3) తెలంగాణలో ఉద్యోగాల పరంగా జరిగిన అన్యాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం
4) తెలంగాణలో అణగారిన వర్గాలకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయడం

**28. స్టేట్‌మెంట్స్**
ఎ. రాపోలు ఆనంద భాస్కర్ ఆధ్వర్యంలో 1997, జూలై 13న ఏర్పడిన తెలంగాణ ప్రగతి వేదిక ప్రత్యేక తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది
బి. తెలంగాణ ప్రగతి వేదిక బోనాల పండుగ కాలాన్ని తెలంగాణ సంస్కృతి పరిరక్షణ దినోత్సవాలుగా ప్రకటించి అనేక కార్యక్రమాలను నిర్వహించింది
సి. తెలంగాణ ప్రగతి వేదిక తెలంగాణ ఐక్య వేదికలో భాగస్వామి సంస్థగా కొనసాగింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ తప్పు, బి, సి సరైనవి
2) ఎ, సి సరైనవి, బి తప్పు
3) సి, తప్పు, ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు, సి సరైనది

**29. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొనసాగుతున్న ప్రజా ఉద్యమంలో భాగంగా అణగారిన కులాలు, తెగలను తెలంగాణ ఉద్యమంలో ఐక్యం చేసే లక్ష్యంతో మారోజు వీరన్న స్థాపించిన సంస్థ?**
1) తెలంగాణ బహుజన సభ
2) తెలంగాణ దళిత గిరిజన సభ
3) దళిత బహుజన మహాసభ
4) దళిత చైతన్య సభ

**30. సూర్యాపేట సదస్సుకు సంబంధించి సరికాని అంశం?**
1) మారోజు వీరన్న తెర వెనుక ఉండి 1977, ఆగస్టు 11న జరిగిన సూర్యాపేట సదస్సుకు చెరువు సుధాకర్ అధ్యక్షత వహించగా వీ ప్రకాశ్ కార్యదర్శిగా వ్యవహరించాడు
2) 610 జీవోను వెంటనే అమలు చేయాలి
3) సీమాంధ్ర రాజకీయ పెత్తనానికి స్వస్తి పలికి ముఖ్యమంత్రి పదవితో పాటు ఆరు కీలకమైన మంత్రి పదవులను తెలంగాణ నాయకులకు అప్పజెప్పాలి
4) 1/70 చట్టం అమలు కోసం మరిన్ని చర్యలు చేపట్టాలి

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-1, | 2-3, | 3-1, | 4-3, |
| 5-1, | 6-3, | 7-2, | 8-3, |
| 9-4, | 10-3, | 11-4, | 12-2, |
| 13-1, | 14-4, | 15-1, | 16-2, |
| 17-2, | 18-1, | 19-2, | 20-3, |
| 21-2, | 22-2, | 23-1, | 24-4, |
| 25-3, | 26-4, | 27-2, | 28-2, |
| 29-3, | 30-3. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

